అక్షరశక్తి
The Power of Pen
Evening Daily

## మహాధర్నా నోటీస్ అందచేసిన ఎంప్లాయి జేఏసీ

జిల్లా ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి చాహత్ బాజ్ పాయ్ ఐఏఎస్ కు తెలంగాణ ఉద్యోగ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఆగస్టు 27 వ తేదీన కలెక్టరేట్ ముందు చేయబోయే మహాధర్నా నోటీస్ అందచేయడం జరిగింది. - అక్షరశక్తి,హనుమకొండ




సంపుటి: 20 | సంచిక: 290 | వరంగల్ | శనివారం, 22 ఆగస్టు 2026 | పేజీలు: 07



# కొండాపై వేటు ఖాయమా?



తెలంగాణ కాంగ్రెస్‌లో మంత్రి కొండా సురేఖ వ్యవహారం రోజురోజుకూ మరింత ఉత్కంఠగా మారుతోంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మంత్రి కొండా సురేఖ కుమార్తె కొండా సుష్మిత చేసిన సంచలన వ్యాఖ్యల నేపథ్యంలో మొదలైన వివాదం.. ఇప్పుడు ఏకంగా మంత్రి పదవికే ఎసరు పెట్టే స్థాయికి చేరిందన్న చర్చ రాజకీయ వర్గాల్లో జోరందుకుంది. సుష్మిత వ్యాఖ్యలపై పార్టీ క్రమశిక్షణ కమిటీ ఇప్పటికే తీవ్రంగా స్పందించడంతో పాటు, మంత్రి కొండా సురేఖకు వివరణ కోరుతూ నోటీసులు జారీ చేసింది. సురేఖ తన వివరణలో సుష్మిత వ్యాఖ్యలతో తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేసినప్పటికీ.. పార్టీ అంతర్గతంగా వివాదం సద్దుమణిగే పరిస్థితి కనిపించడం లేదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు పలువురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఈ అంశాన్ని అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లేందుకు సిద్ధమవుతున్నట్లు వార్తలు రావడం పరిస్థితిని మరింత సంక్లిష్టంగా మార్చింది. సుమారు 20 నుంచి 30 మంది ఎమ్మెల్యేలు సీఎల్పీలో సమావేశమై ఈ వ్యవహారంపై చర్చించినట్లు కూడా తాజా కథనాలు పేర్కొంటున్నాయి.

- అక్షరశక్తి, వరంగల్

- సురేఖ చుట్టూ ఉచ్చు బిగుస్తోందా?
- సుష్మిత వ్యాఖ్యలపై కాంగ్రెస్ అధిష్ఠానం సీరియస్
- ఎమ్మెల్యేల ఫిర్యాదులతో పెరిగిన ఒత్తిడి
- క్రమశిక్షణ కమిటీ ముందుకు వరుస ఫిర్యాదులు
- మంత్రి పదవి నుంచి ఉద్వాసనపై జోరుగా చర్చ
- సురేఖ స్థానంలో ఆది శ్రీనివాస్?

5

## అలరించిన కళారూపాలు...

అక్షరశక్తి, హనుమకొండ: అంతరించి పోతున్న కళా రూపాలు మరో సారి మన ముందుకు తీసుకువస్తున్నది పర్యాటక శాఖ. హరికథ, బుర్రకథ, బతుకమ్మ, వంటి కళారూపాల ప్రదర్శనకు హరిత కాకతీయ వేదికగా నిలిచింది. ప్రతీ శనివారం తెలంగాణా పర్యాటక అభివృద్ధి మండలి ఆధ్వర్యంలో హరిత కాకతీయ లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగం శనివారం సాయంత్రం నిర్వహించిన కళారూపాలు పర్యాటకులను, వీక్షకులను కట్టిపడేశాయి.



## ఇంటర్ పూర్తయిన వారికి 25th న జాబ్ మేళా

**హెచ్సీఎల్ లో సాఫ్ట్వేర్ ఉద్యోగాల ఎంపిక**

**అక్షరశక్తి, హనుమకొండ:** ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులకు "హెచ్ సీ ఎల్ టెక్నాలజీ" వారు నిర్వహిస్తున్న "టెక్ బీ ప్రోగ్రాం" కోసం మెగా జాబ్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాధికారి గోపాల్ గారు ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 25th 2026 (మంగళవారం) సమయం: ఉదయం 11:30 గంటలకు హన్మకొండ అంబేద్కర్ విగ్రహం దగ్గర ఐసీఎ స్పెస్ కంప్యూటర్ కేంద్రంలో అర్హత పరీక్ష నిర్వహించబడును. ఈ ఎంపికకు గాను 20252026 విద్యా సం. లో MPC, జనరల్, ఒకేషనల్ ఏ గ్రూపులో ఇంటర్ పూర్తి చేసినా అర్హులే. ఇంటర్ పరీక్షల్లో 75 % మార్కులుంటే చాలు. టెక్బీ ప్రోగ్రాంలో ఎంపికయిన వారికి "సాఫ్ట్ వేర్" ఉద్యోగం తో పాటు డిగ్రీ కూడా పూర్తి చేసుకోవచ్చు. జీతం సం. నికి 2.2 నుండి 2.5 లక్షలుంటుంది. అభ్యర్థులు తప్పనిసరిగా తీసుకురావాల్సిన సర్టిఫికేట్లు పదవతరగతి, ఇంటర్ ఉత్తీర్ణత, ఆధార్ కార్డ్, పాస్ పోర్ట్ ఫోటో, ఆండ్రాయిడ్ మొబైల్. మరిన్ని వివరాలకు జిల్లా ఇంఛార్జ్ నరేష్ (7569177071 / 79818 34205 ) ను సంప్రదించవచ్చు.విద్యార్థులకు "హెచ్ సీ ఎల్ టెక్నాలజీ" వారు నిర్వహిస్తున్న "టెక్ బీ ప్రోగ్రాం" కోసం మెగా జాబ్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాధికారి గోపాల్ గారు ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 25th 2026 (మంగళవారం) సమయం: ఉదయం 11:30 గంటలకు హన్మకొండ అంబేద్కర్ విగ్రహం దగ్గర ఐసీఎస్పెస్ కంప్యూటర్ కేంద్రంలో అర్హత పరీక్ష నిర్వహించబడును. ఈ ఎంపికకు గాను 20252026 విద్యా సం. లో MPC, జనరల్, ఒకేషనల్ ఏ గ్రూపులో ఇంటర్ పూర్తి చేసినా అర్హులే. ఇంటర్ పరీక్షల్లో 75 % మార్కులుంటే చాలు. టెక్బీ ప్రోగ్రాంలో ఎంపికయిన వారికి "సాఫ్ట్ వేర్" ఉద్యోగం తో పాటు డిగ్రీ కూడా పూర్తి చేసుకోవచ్చు. జీతం సం. నికి 2.2 నుండి 2.5 లక్షలుంటుంది. అభ్యర్థులు తప్పనిసరిగా తీసుకురావాల్సిన సర్టిఫికేట్లు పదవతరగతి, ఇంటర్ ఉత్తీర్ణత, ఆధార్ కార్డ్, పాస్ పోర్ట్ ఫోటో, ఆండ్రాయిడ్ మొబైల్. మరిన్ని వివరాలకు జిల్లా ఇంఛార్జ్ నరేష్ (7569177071 / 79818 34205 ) ను సంప్రదించవచ్చు.

## వాట్సాప్ చాట్‌బాట్‌కు ఏఐ అనుసంధానం

- **విద్యుత్ వినియోగదారులకు మరింత చేరువగా టీజీ ఎన్పీడీసీఎల్ ఏఐ**

**అక్షరశక్తి,ములుగు:** విద్యుత్ వినియోగదారులకు మరింత మెరుగైన, వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించేందుకు తెలంగాణ ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీ ఎన్పీడీసీఎల్) ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగిస్తోందని ములుగు సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ బి. బిక్షపతి తెలిపారు. ఇందులో భాగంగా 24 గంటలు, 7 రోజులు అందుబాటులో ఉండే ఏఐ వాట్సాప్ చాట్‌బాట్ సేవలను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చాట్‌బాట్ నంబర్ 87124 81489కు వాట్సాప్‌లో 'Hi' అని సందేశం పంపడం ద్వారా ఫిర్యాదుల నమోదు, బిల్లింగ్, కొత్త విద్యుత్ సర్వీసు కనెక్షన్, సోలార్ తదితర సేవలకు సంబంధించిన సమాచారాన్ని పొందవచ్చన్నారు. విద్యుత్ సరఫరా సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు టీజీ ఎన్పీడీసీఎల్ టోల్‌ఫ్రీ నంబర్ 1912, ఏఐ వాట్సాప్ చాట్‌బాట్, మొబైల్ యాప్, వెబ్‌సైట్ వంటి డిజిటల్ సేవలను బలోపేతం చేసిందని బిక్షపతి తెలిపారు. వినియోగదారుల ఫిర్యాదులను నమోదు చేసి సంబంధిత అధికారులకు చేరవేయడంతో పాటు, పరిష్కార ప్రక్రియను సమర్థవంతంగా పర్యవేక్షిస్తున్నామని పేర్కొన్నారు. వినియోగదారుల సంతృప్తే సంస్థకు అత్యంత ప్రాధాన్యత అని, ప్రతి వినియోగదారుడికి వేగవంతమైన, నాణ్యమైన సేవలు అందించేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత విస్తృతంగా వినియోగిస్తున్నామని ఎస్ఈ తెలిపారు. వినియోగదారులు డిజిటల్ సేవలను సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను సులభంగా నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు.

## అర్చకులు విష్ణువర్ధన్‌కు సన్మానం



**అక్షరశక్తి, మడికొండ:** గ్రేటర్ వరంగల్ కాజీపేట మండలం మడికొండ మెట్టు గుట్ట శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయ అర్చకులుగా శాశ్వత ప్రాతిపదికన నియమితులైన రాశరం విష్ణువర్ధన్ చార్యులును బీజేపీ జిల్లా కార్యదర్శి పొనగోటి వెంకట్ రావు, బైరి సతీష్ గౌడ్, ధార ధనుంజయ్, దారెంగుల రాజేష్, దోపతి సాయి రెడ్డి, కార్తీక్ తదితరులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# గూడూరులో 1,000 మంది విద్యార్థులతో 2కె రన్

- **జెండా ఊపి ప్రారంభించిన జిల్లా ఎస్పీ డా.శబరీష్**








**అక్షరశక్తి, గూడూరు:** యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడుతూ డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గూడూరు మండల కేంద్రంలో మన ఊరు మన బాధ్యత '2కె రన్ - ఫర్ డ్రగ్స్ ఫ్రీ సొసైటీ' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో స్థానిక పాఠశాలలు, కళాశాలలకు చెందిన 1,000 మందికి పైగా విద్యార్థులు, యువతీ యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్ పి., ఐపీఎస్ జెండా ఊపి 2కె రన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, యువతను ఉద్దేశించి ఎస్పీ డా. శబరీష్ మాట్లాడుతూ.. విద్యార్థి దశ ఎంతో విలువైనదని, యువత దురలవాట్లకు దూరంగా ఉంటూ తమ జీవిత లక్ష్యాలను సాధించేందుకు కష్టపడాలని సూచించారు. డ్రగ్స్, గంజాయి వంటి మాదకద్రవ్యాలు శారీరక, మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపడంతో పాటు భవిష్యత్తును నాశనం చేస్తాయని హెచ్చరించారు. క్షణిక ఆనందం కోసం మాదకద్రవ్యాలకు అలవాటు పడితే జీవితాంతం తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. డ్రగ్స్ వినియోగం, అక్రమ రవాణా, విక్రయాలను అరికట్టేందుకు పోలీస్ శాఖ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తోందని ఎస్పీ తెలిపారు. ఇందులో భాగంగా గంజాయి టెస్టింగ్ కిట్ పనితీరును విద్యార్థులకు వివరించారు. మాదకద్రవ్యాల వినియోగంపై అనుమానం ఉన్న సందర్భాల్లో పరీక్షల ద్వారా గుర్తించే విధానం గురించి అవగాహన కల్పించారు. యువత ఇటువంటి పరిస్థితులకు దూరంగా ఉండి తమ భవిష్యత్తును కాపాడుకోవాలని సూచించారు. డ్రగ్స్‌ను విక్రయించడం, సరఫరా చేయడం, రవాణా చేయడం లేదా వినియోగించడం వంటి చర్యలకు పాల్పడితే ఎన్ డి పి ఎస్ చట్టం ప్రకారం కఠినమైన చట్టపరమైన చర్యలు ఉంటాయని ఎస్పీ స్పష్టం చేశారు. ఇలాంటి కేసుల్లో చిక్కుకోవడం వల్ల భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు, విదేశీ ప్రయాణాలకు సంబంధించిన అవకాశాలపై కూడా ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని తెలిపారు. జిల్లాను గంజాయి, డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు ప్రజలు, యువత పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్పీ పిలుపునిచ్చారు. జిల్లాలో ఎక్కడైనా గంజాయి సాగు, రవాణా, విక్రయాలకు సంబంధించిన సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని కోరారు. సమాచారం అందించిన వారికి రూ.5,000 వరకు నగదు బహుమతి అందజేస్తామని తెలిపారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. గంజాయి, డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం కోసం యాంటీడ్రగ్ హెల్ప్‌లైన్ నంబర్ 87126 56999కు సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమం ముగింపులో ఎస్పీ డా. శబరీష్ పి., ఐపీఎస్ ఆధ్వర్యంలో సీఐ వినయ్ కుమార్, ఎస్సై రమేష్ బాబు, సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్,వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు,యువతతో కలిసి డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. ప్రజాప్రతినిధులు,పట్టణ ప్రముఖులు,విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మోడీ ప్రభుత్వం అమెరికాతో చేసుకున్న వాణిజ్య ఒప్పందాలను రద్దు చేసుకోవాలి



**అక్షరశక్తి, హన్మకొండ :** ఇటీవల కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అమెరికా ప్రభుత్వంతో చేసుకున్న అన్ని రకాల స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను రద్దు చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావడం కోసం ఎమ్మెల్యే ఎంపీలకు వినతి పత్రాలు ఇవ్వాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కె ఎం) జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ఈరోజు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి అఖిలభారత రైతుకూలీ సంఘం(ఏఐకేఎంఎస్) వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి బృందం కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచర్ల బాలరాజు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం 2014 సంవత్సరంలో అధికారంలోకి వచ్చిన సందర్భంలో రైతులకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయలేదన్నారు. రైతులకు లాభదాయకమైన కనీసం మద్దతు ధర ఇస్తామని మోసం చేసిందన్నారు. పేద మధ్యతరగతి రైతులకు కౌలు రైతులకు వ్యవసాయ కూలీలకు సంపూర్ణ రుణమాఫీని నిరాకరిస్తూ బడా కార్పొరేట్ దోపిడిదారులకు మాత్రం 16 లక్షల కోట్ల రూపాయలు బకాయిలను మాఫీ చేసిందన్నారు. విద్యుత్ సవరణ బిల్లు తీసుకువచ్చి క్రమక్రమంగా విద్యుత్ వ్యవస్థను ప్రైవేటీకరించేందుకు స్మార్ట్ మీటర్ల మోడీ ప్రభుత్వం ద్వారా ఈ పనికి పూనుకుంటున్నదని ఆయన విమర్శించారు. ప్రమాదకరమైన విత్తన బిల్లును తీసుకువచ్చిందని దీనివల్ల భారత ప్రభుత్వానికి విత్తన ఉత్పత్తి తదితర విషయాలపై పూర్తి అధికారం కోల్పోతుందని ఇది అమెరికా మరియు ఇతర దేశాల కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా మారడమేనని ఆయన అన్నారు. వ్యవసాయ రంగంపై రాష్ట్రాలకు ఉండే హక్కులను మోడీ ప్రభుత్వం హరించి వేస్తున్నదని ఇది రాజ్యాంగంలోని సమాఖ్య విధానానికి వ్యతిరేకమని అన్నారు. బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న వ్యవసాయ కార్పొరేటీకరణ విద్యుత్ ప్రైవేటీకరణ కార్మిక వ్యతిరేకమైన లేబర్ కోడ్ల అమలు పై శాసనసభలో చర్చించి వీటికి వ్యతిరేకంగా తీర్మానాలు చేయాలని ఎమ్ ఎల్ ఏ ను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు జక్కుల తిరుపతి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గట్టి కృష్ణ జిల్లా కోశాధికారి బండి వెంకటేశ్వర్లు ఇనుముల కృష్ణ పిడిఎస్యు వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ తదితరులు ఉన్నారు.

# సంస్కృతికి వారధులు జానపద కళాకారులు

- పీఠాధిపతి ఆచార్య గడ్డం వెంకన్న
- భట్టు కిషన్‌కు జానపద కళారత్న పురస్కారం



**అక్షరశక్తి:** వరంగల్ హంటర్‌రోడ్‌లోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం జానపద గిరిజన విజ్ఞాన పీఠంలో ప్రపంచ జానపద దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. పీఠాధిపతి ఆచార్య గడ్డం వెంకన్న అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రముఖ గిరిజన కళాకారుడు భట్టు కిషన్‌కు 'జానపద కళారత్న' పురస్కారం అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా ఆచార్య గడ్డం వెంకన్న మాట్లాడుతూ జానపద కళాకారులు సంస్కృతికి వారధులని అన్నారు. 1995 నుంచి పీఠం వేలాది మంది కళాకారులను గుర్తించి, వారికి ప్రభుత్వ ఇళ్లు, ఇంటి స్థలాలు, పెన్షన్లు, సంక్షేమ పథకాలు అందేలా కృషి చేసిందన్నారు. వివిధ రాష్ట్రాల్లో కళా ప్రదర్శనలకు అవకాశాలు కల్పించడంతో పాటు జానపద, గిరిజన కళలు, సంస్కృతిపై పరిశోధనలు, డాక్యుమెంటేషన్, కళోత్సవాలు నిర్వహిస్తూ కళాకారుల అభ్యున్నతికి పీఠం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. పురస్కార గ్రహీత భట్టు కిషన్ మాట్లాడుతూ 45 ఏళ్లకు పైగా బంజారా సంస్కృతి, సంప్రదాయాలకు సంబంధించిన కథలతో పాటు తుల్జాభవాని, రాణా ప్రతాప్‌సింగ్ తదితర కథలను ప్రదర్శిస్తూ బంజారా సమాజంలో గౌరవం పొందానన్నారు. గత 40 ఏళ్లుగా పీఠంతో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తించి పురస్కారం అందించడం ఆనందంగా ఉందన్నారు. అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ శ్రీమంతుల దామోదర్, డాక్టర్ బాసాని సురేష్, డాక్టర్ చూరపల్లి రవికుమార్, విశ్రాంత ఉపాధ్యాయులు పారేపల్లి రవీందర్ తదితరులు మాట్లాడుతూ జానపద కళాకారులను ప్రోత్సహించడంలో, ఆశ్రిత కులాల సంస్కృతి, సంప్రదాయాలను డాక్యుమెంటేషన్ చేసి పుస్తక రూపంలో అందించడంలో పీఠం చేస్తున్న కృషిని అభినందించారు. కార్యక్రమంలో పీఠం సిబ్బంది మహమ్మద్ అలీ ఖాన్, పరిశోధకులు సానబోయిన సతీష్, రాంబాబు, కీరావత్ సుధాకర్, నాసగోని అంజనేయులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ఈగ వెంకటేశ్వర్లు, గుర్రం రాజమౌళి, బొద్దుల వెంకటేశ్వర్లు, కోడూరి రమేశ్, ఎం.ఏ. తెలుగు విద్యార్థులు, పరిశోధకులు పాల్గొన్నారు.

# గొప్ప మానవీయ పథకం.. సన్న బియ్యం పంపిణీ

- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- లబ్ధిదారులకు డిజిటల్ స్మార్ట్ రేషన్‌కార్డుల పంపిణీ



**అక్షరశక్తి, స్టేషన్‌ఘన్‌పూర్:** మానవీయ కోణంలో అమలు చేస్తున్న గొప్ప పథకం సన్న బియ్యం పంపిణీ పథకం అని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. వేలేరు మండల కేంద్రంలోని రైతు వేదికలో, ధర్మసాగర్ మండల కేంద్రంలోని సుస్మిత గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన వేలేరు, ధర్మసాగర్ మండలాలకు సంబందించిన కొత్త డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా అత్యంత భద్రతా ప్రమాణాలతో జారీ చేసిన డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..... కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టే ప్రజా సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేక బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై దుర్మార్గంగా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. రెండు రోజుల క్రితం ఎక్కడో ఆదిలాబాద్ లో సంజీవ రెడ్డి అనే వ్యక్తికి ఇతర కాంగ్రెస్ నాయకులకు గొడవ జరిగితే అది కడియం శ్రీహరి గారిపైనే జరిగింది అని సోషల్ మీడియాలో ప్రచారం చేశారు. ఇంత దుర్మార్గంగా అబద్ధపు వార్తలు చేయడం బిఆర్ఎస్ నాయకుల దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ కొన్ని యూట్యూబ్ ఛానల్స్ కొని నెల జీతాలు ఇస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై, నాయకులపై సంబంధంలేని, సబ్జెక్ట్ లేని వార్తలతో విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజా స్వామ్య వ్యవస్థలో ఇది సరైన పద్ధతి కాదని సూచించారు. నా 35ఏళ్ల రాజకీయ జీవితంలో ఏనాడూ ఎవరి దగ్గర రూపాయి అవినీతికి పాల్పడలేదని స్పష్టం చేశారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం, పేద ప్రజల సంక్షేమం కోసమే నిరంతరం కృషి చేస్తున్నాని తెలిపారు. కొత్తగా ఏర్పడిన వేలేరు మండలంలో మూడు ప్రధాన సమస్యలు ఉన్నాయని అన్నారు. అందులో మొదటిది మల్లన్న గండి రిజర్వాయర్ నుండి సాగు నీరు అందించాలని చెప్పారు. మల్లన్న గండి లిఫ్ట్ 1 పనులు వేగంగా జరుగుతున్నాయని అతి త్వరలోనే వేలేరుకు గోదావరి జలాలు తీసుకువస్తానని తెలిపారు. కొత్త మండలంలో మండల కార్యాలయాలు నిర్మాణం చేయాల్సి ఉందని ఇప్పటికే తహసీల్దార్ కార్యాలయం నిర్మాణానికి 2కోట్ల 25లక్షలు మంజూరు అయ్యాయని, రెండు మూడు రోజుల్లో ఎంపీడివో కార్యాలయానికి మరో 2కోట్లు మంజూరు కానున్నాయని అన్నారు. నెల రోజుల లోపు మండల కార్యాలయాల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తానని వెల్లడించారు. వేలేరు నుండి కొమ్ముగుట్ట వరకు రోడ్డు అభివృద్ధికి పంచాయతీ రాజ్ హ్యామ్ పథకం ద్వారా 14కోట్లు మంజూరు అయ్యాయని త్వరలోనే పనులు పూర్తి చేయిస్తానని తెలిపారు. అలాగే వేలేరు మండల కేంద్రంలో అసంపూర్తిగా ఉన్న ప్రధాన రహదారిని పూర్తి చేయాల్సి ఉందని అన్నారు. వేలేరుకు సాగు నీరు తీసుకురాలేకపోయినా, మండల కార్యాలయాలు నిర్మాణం చేయకపోయినా, రోడ్డు పనులు పూర్తి చేయకపోయినా మళ్ళీ కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయమని అడగనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వేలేరు, ధర్మసాగర్ మండలాల సర్పంచులు, తహసీల్దార్లు, ఎంపిడివోలు, మండల నాయకులు, ఇతర ప్రజా ప్రతినిధులు, రేషన్ డీలర్లు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా బోనాల వేడుకలు






**అక్షరశక్తి,హనుమకొండ:** నక్కలగుట్ట లోని కాకతీయ మహిళా జూనియర్ డిగ్రీ కళాశాలలో శనివారం బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇంటర్,డిగ్రీ విద్యార్థినులు సాంప్రదాయ దుస్తులు ధరించి అన్నం, బెల్లం ,పెరుగు పాలు కలిపి పవిత్రంగా బోనం తయారు చేశారు. వేప ఆకులు, పసుపు, కుంకుమ,దీపంతో ప్రత్యేకంగా అలంకరించారు. విద్యార్థినిలు బోనాలు తలపై ఎత్తుకొని డప్పు చప్పుల తో పోతరాజు నృత్యాల మధ్య నగర వీధుల్లో ర్యాలీ నిర్వహించి అమ్మవారికి తొలి నైవేద్యంగా బోనం సమర్పించారు. వర్షాలు బాగా కురవాలని.. రైతులకు పాడిపంటలు సమృద్ధిగా పండాలని.. గ్రామ, పట్టణ, నగరాలు సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు. అనంతరం డిజె పాటలకు నృత్యాలు చేసి ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు మట్టేవాడ మాధవ్, వంగ రాజేందర్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఈ. రామచందర్, సంజీవ్ అధ్యాపకులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి



**అక్షరశక్తి,ములుగు:** ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రతి పోలింగ్ కేంద్రంలో అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని భారత ఎన్నికల సంఘం కార్యదర్శి నవీన్ కుమార్ అధికారులను ఆదేశించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ-2026లో భాగంగా శనివారం ములుగు జిల్లాలోని వెంకటాపూర్ మండలం పాలంపేట, గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. బూత్ స్థాయి అధికారులతో మాట్లాడి క్షేత్రస్థాయిలో చేపడుతున్న సవరణ కార్యక్రమాల వివరాలను తెలుసుకున్నారు. ప్రజలతోనూ మాట్లాడి ఓటర్ల జాబితాలో పేర్లు, వివరాల మార్పులు, చేర్పులు, అభ్యంతరాలపై వివరాలు సేకరించారు. ఏఈఆర్‌ఓలు తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను క్రమం తప్పకుండా సందర్శించి క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించాలని నవీన్ కుమార్ సూచించారు. బీఎల్‌ఓలు ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం కలెక్టరేట్ లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి ఏఈఆర్‌ఓలు, ఎన్నికల అధికారులతో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ-2026 పురోగతిపై సమీక్ష నిర్వహించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు జాబితాలో ఉండేలా చూడటంతో పాటు మరణించిన వారు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారు, డూప్లికేట్ నమోదులను నిబంధనల ప్రకారం పరిశీలించాలని సూచించారు. ములుగు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 308 పోలింగ్ కేంద్రాలు ఉండగా, ముసాయిదా ఓటర్ల జాబితాలో 2,09,128 మంది ఓటర్లు ఉన్నట్లు అధికారులు వివరించారు. ఇందులో 1,01,964 మంది పురుషులు, 1,07,143 మంది మహిళలు, 21 మంది ఇతరులు ఉన్నారు. ప్రత్యేక సవరణలో 11,308 నో మ్యాపింగ్, 30,326 అనామలీస్ కేసులు కలిపి 41,634 కేసులు ఉన్నట్లు తెలిపారు. ప్రతి కేసును క్షుణ్ణంగా పరిశీలించి వాస్తవ పరిస్థితిని నిర్ధారించిన అనంతరమే నిర్ణయం తీసుకోవాలని నవీన్ కుమార్ ఆదేశించారు. ఏఈఆర్‌ఓలు, బీఎల్‌ఓలు సమన్వయంతో పనిచేసి పెండింగ్ అంశాలను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సి.హెచ్. మహేందర్ జి, ఆర్డీఓ కృష్ణవేణి, తహసీల్దార్లు, ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శిగా కె.పూజ బాధ్యతల స్వీకరణ

**అక్షరశక్తి,వరంగల్:** వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శిగా కె.పూజ శనివారం బాధ్యతలు స్వీకరించారు. పదోన్నతి ప్రాతిపదికన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగా, వరంగల్‌లో పనిచేస్తున్న కె.పూజ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శిగా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా న్యాయ సేవాధికార సంస్థ ఇన్‌చార్జి కార్యదర్శి ఎ.ప్రదీప్, సూపరింటెండెంట్ మోహన్‌రావు, సిబ్బంది కె.పూజకు శుభాకాంక్షలు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం కె.పూజ మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఉచిత న్యాయ సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజల్లో న్యాయ సేవలపై అవగాహన పెంచడంతో పాటు లోక్‌అదాలత్‌లు, న్యాయ అవగాహన కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా నిర్వహిస్తున్న వివిధ న్యాయ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా ప్రజలకు చేరువ చేయాలని, ఇందుకోసం అధికారులు, సిబ్బంది, ప్యానెల్ న్యాయవాదులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.






# ప్రభుత్వ వృత్తివిద్యా జూనియర్ కళాశాలలో భారీగా పెరిగిన అడ్మిషన్లు

**అక్షరశక్తి, హన్మకొండ :** హనుమకొండలోని ప్రభుత్వ వృత్తివిద్య జూనియర్ కళాశాలలో ఈ విద్యాసంవత్సరం విద్యార్థుల అడ్మిషన్లు గణనీయంగా పెరిగి 545 కు చేరుకున్నాయి. ఈ శుభసందర్భంగా కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ ఎస్. శ్రీధర్ అధ్యక్షతన అడ్మిషన్ల విజయోత్సవ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన హనుమకొండ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఏ. గోపాల్ కేక్ కట్ చేసి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... 2018 సంవత్సరం నుంచి ఇప్పటివరకు జరిగిన అడ్మిషన్లతో పోల్చితే, ఈ సంవత్సరం రికార్డు స్థాయిలో 545 అడ్మిషన్లు నమోదు కావడం విశేషమన్నారు. ఈ మైలురాయితో హనుమకొండ జిల్లాలోనే కళాశాల ద్వితీయ స్థానంలో నిలిచిందని హర్షం వ్యక్తం చేశారు. అడ్మిషన్ల సంఖ్యను పెంచడంలో విశేష కృషి చేసిన కళాశాల అడ్మిషన్ ఇన్చార్జ్ డాక్టర్ సవ్వాసి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ ఎస్. శ్రీధర్ మరియు అధ్యాపక బృందాన్ని జిల్లా విద్యాధికారి ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన వృత్తివిద్యా సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ విజయోత్సవ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# "మెగా ఆఫ్‌క్యాంపస్ జాబ్ డ్రైవ్–2026" పోస్టర్ ఆవిష్కరణ

**అక్షరశక్తి, కేయూ క్యాంపస్ :** కాకతీయ విశ్వవిద్యాలయ స్వర్ణోత్సవ సంవత్సరం సందర్భంగా విశ్వవిద్యాలయ ప్లేస్‌మెంట్ సెల్, వరంగల్ నిర్మాణ్ ఓఆర్‌జీ ఆధ్వర్యంలో ఆగస్టు 25వ తేదీ మంగళవారం ఉదయం 9.30 గంటల నుంచి విశ్వవిద్యాలయ సెనెట్ హాల్‌లో "మెగా ఆఫ్‌క్యాంపస్ జాబ్ డ్రైవ్-2026" ప్లేస్‌మెంట్ సెల్ సంచాలకులు డా. చిర్రా రాజు తెలిపారు. జాబ్ డ్రైవ్‌కు సంబంధించిన గోడపత్రికను విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఆవిష్కరించారు. 2018-2026 మధ్య ఐటీఐ, డిప్లొమా, ఇంజినీరింగ్ డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు క్యూఆర్ కోడ్ ద్వారా ముందస్తుగా నమోదు చేసుకుని జాబ్ డ్రైవ్‌కు హాజరుకావచ్చని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.25,000 వరకు ప్రారంభ వేతనం లభించనుందని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి జాబ్ డ్రైవ్‌ను ప్రారంభించనున్నారు. ప్రముఖ సంస్థలు Frugies (Sutherland, Sagility, Digitide, Airtel), Quess (KIA Motors, Schneider, Dixon), Lenskart, Apollo, Consortax, A & C Solutions, Disha Staffing తదితర సంస్థలు ఈ డ్రైవ్‌లో పాల్గొని అభ్యర్థులను ఎంపిక చేయనున్నాయి. గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, ప్లేస్‌మెంట్ సెల్ సంచాలకులు డా. చిర్రా రాజు, తెలుగు విభాగాధిపతి డా. ఎం. లింగయ్య, నిర్మాణ్ ఓఆర్‌జీ సెంటర్ మేనేజర్ బొట్లపాటి రాఘవ కుమార్, తీగల శ్రీకాంత్, నరేష్ తుప్పారి తదితరులు పాల్గొన్నారు. జాబ్ డ్రైవ్‌కు సంబంధించిన మరిన్ని వివరాలను కాకతీయ విశ్వవిద్యాలయ వెబ్‌సైట్ www.kakatiya.ac.in ద్వారా తెలుసుకోవచ్చని డా. చిర్రా రాజు తెలిపారు.



# మహాధర్నా నోటీస్ అందచేసిన ఎంప్లాయి జేఏసీ

**అక్షరశక్తి,హనుమకొండ:** జిల్లా ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి చాహత్ బాజ్ పాయ్ ఐఏఎస్ కు తెలంగాణ ఉద్యోగ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఆగస్టు 27 వ తేదీన కలెక్టరేట్ ముందు చేయబోయే మహాధర్నా నోటీస్ అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా జాక్ నేతలు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలు ఎంతో కాలంగా పెండింగ్లో ఉన్నాయని ముఖ్యంగా పి ఆర్ సి, పాత పెన్షన్ పునరుద్ధరణ, పెండింగ్లో ఉన్న ఆరు డీ ఎ లు,పూర్తి స్థాయిలో ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్, పెండింగ్ బిల్లుల సమస్యలు ప్రభుత్వం వెంటనే తీర్చాలని అందుకొరకు ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావడం కొరకుదశల వారీగా కార్యాచరణ తీసుకోవడం జరుగుతుందని అందులో భాగంగానే రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు 27 ఆగస్టు నాడు కలెక్టరేట్ ముందు పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లతో ధర్నా చేయబోతున్నామని పేర్కొన్నారు.



ఈ ధర్నా కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొనాలని జేఏసీ నేతలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట ఉపాధ్యక్షులు అన్నమనేని జగన్ మోహన్ రావు, జేఏసీ కార్యదర్శి, టి జి ఓస్ అధ్యక్షులు ఆకవరపు శ్రీనివాస్ కుమార్, కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ కుమార్, నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాస్య నాయక్,పి ఆర్ టి యూ అధ్యక్షులు M.తిరుపతి రెడ్డి, టీ ఎన్ జి ఓస్ కార్యదర్శి బైరి సోమయ్య, టీ ఎస్ యూ టి ఎఫ్ కార్యదర్శి పెండెం రాజు, టీ పి టి ఎఫ్ అధ్యక్షులు శ్రీరామాంజనేయులు, రావుల రమేష్, డి టి ఎఫ్ కార్యదర్శి శ్రీనివాస్, పుల్లూరు వేణుగోపాల్, పనికెల రాజేష్,మాధవ రెడ్డి,సలీం,రాజమౌళి, లక్ష్మీ ప్రసాద్,,శ్యాం సుందర్,బింగి సురేష్, రాజేశ్వర్ రెడ్డి, భగవాన్ రెడ్డి,అనూప్,ప్రణయ్, మాలకొండ రెడ్డి, నికిల్,శ్రీనివాస్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ ఆధ్వర్యంలో సురవరం ప్రథమ వర్ధంతి


**అక్షరశక్తి, హనుమకొండ/గుండ్ల సింగారం :** దేశ రాజకీయాలలో క్రియాశీల పాత్ర పోషించి జాతీయ విప్లవోద్యమ నేతగా, మార్క్సిస్టు మేధావిగా ప్రపంచ కార్మిక నేతగా, విరోచిత విప్లవ పోరాటాలని మలుపు తిప్పిన సిపిఐ సీనియర్ నాయకులు, సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటు సభ్యులు అమరజీవి కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి చివరి వరకు నమ్మిన సిద్ధాంతం కోసం అవిశ్రాంత పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి అని, వారి ఆశయ సాధనలో పునరంకితం అవుతూ సురవరం స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు ఉధృతం చేయాలని సిపిఐ హనుమకొండ మండల కార్యదర్శి ఎన్ ఎ స్టాలిన్ పిలుపునిచ్చారు. శనివారం సిపిఐ మాజీ ప్రధాన కార్యదర్శి, నల్గొండ పార్లమెంట్ మాజీ సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి గారి మొదటి వర్ధంతి సందర్భంగా గుండ్ల సింగారంలోని సురవరం సుధాకర్ రెడ్డి నగర్ లో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సురవరం సుధాకర్ రెడ్డికి అరుణాంజలిశ్రద్ధాంజలి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు సురవరం గారి చిత్ర పటానికి




పూలమాలలు వేసి ఘనంగా విప్లవ జోహార్లు నివాళులు అర్పించారు. ఆయన జీవితాన్ని స్మరించుకుంటూ వారి సురవరం ఆశయాల సాధన కోసం పయనిస్తూ ఆయన చూపిన మార్గాన ముందుకు సాగాలని, ప్రజా సమస్యలపై నిరంతర పోరాటాలు నిర్వహించడమే సుధాకర్ రెడ్డికి ఘనమైన నివాళులు అర్పించిన వాళ్ళమవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి గుంటి రాజేందర్, నాయకులు పొనుగోటి రాముగోపాల్ చారి, పూజారి అమృతయ్య, కోడెపాక బాబు, మామునూరి దామోదర్, కేతపాక ప్రసాద్, మాలోత్ మంగ, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందంతో కేంబ్రిడ్జ్ విద్యావేత్తల కీలక సమావేశం

**అక్షరశక్తి, హైదరాబాద్ :** తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయం విద్యావేత్తల బృందంతో సమావేశం నిర్వహించింది. తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ఈ బృందం కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ ప్రతినిధులతో తెలంగాణలో విద్యా, పరిశోధన రంగాల్లో భాగస్వామ్య అవకాశాలపై విస్తృతంగా చర్చించింది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్‌బాబు, సీఎం సలహాదారు, ఎక్స్‌అఫీషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్‌రంజన్ పాల్గొన్నారు. ప్రపంచంలోని అత్యుత్తమ విద్యా సంస్థలకు హైదరాబాద్‌లో ఉన్న అవకాశాలను, కేంబ్రిడ్జ్ ప్రతినిధులకు వివరించారు. హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి విజ్ఞాన



కేంద్రంగా తీర్చిదిద్దే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యంలో భాగస్వాములు కావాలని ఆహ్వానించారు. కేంబ్రిడ్జ్ జడ్జ్ బిజినెస్ స్కూల్‌లో భారత ప్రభుత్వ ఆధ్వర్యంలోని మార్కెటింగ్ చైర్ ప్రొఫెసర్ జైదీప్ ప్రభు, అదే సంస్థకు చెందిన ప్రొఫెసర్ వెంకట సిరీష్ గండికోట, 'ఫ్రూగల్ ఏఐ' కోచైర్ తెలంగాణతో కలిసి పనిచేసేందుకు ఆసక్తి వ్యక్తం చేశారు. తెలంగాణలో ఉన్న అవకాశాలపై వారు ప్రత్యేకంగా సానుకూలంగా స్పందించారు. హైదరాబాద్‌లో విద్యా కార్యక్రమాలు నిర్వహించడం, సంయుక్తంగా పరిశోధనలు చేపట్టడం, యువ పారిశ్రామికవేత్తలకు అవసరమైన ఇంక్యుబేషన్, స్టార్టప్‌ల అభివృద్ధికి సహకరించడం వంటి అంశాల్లో భాగస్వామ్యానికి ఒక స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని ఇరు వర్గాలు అంగీకరించాయి. ప్రపంచ ప్రఖ్యాత కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయంతో తెలంగాణ భాగస్వామ్యానికి ఈ చర్చలు కొత్త మార్గం చూపనున్నాయి. హైదరాబాద్‌ను అంతర్జాతీయ విద్యా, పరిశోధన, ఆవిష్కరణల కేంద్రంగా తీర్చిదిద్దాలన్న 'తెలంగాణ రైజింగ్' లక్ష్యానికి ఈ సమావేశం మరింత బలం చేకూర్చనుంది.

# కొండాపై వేటు ఖాయమా?

- సురేఖ చుట్టూ ఉచ్చు బిగుస్తోందా?
- సుష్మిత వ్యాఖ్యలపై కాంగ్రెస్ అధిష్ఠానం సీరియస్
- ఎమ్మెల్యేల ఫిర్యాదులతో పెరిగిన ఒత్తిడి
- క్రమశిక్షణ కమిటీ ముందుకు వరుస ఫిర్యాదులు
- మంత్రి పదవి నుంచి ఉద్వాసనపై జోరుగా చర్చ
- సురేఖ స్థానంలో ఆది శ్రీనివాస్?



**అక్షరశక్తి, వరంగల్ :** తెలంగాణ కాంగ్రెస్‌లో మంత్రి కొండా సురేఖ వ్యవహారం రోజురోజుకూ మరింత ఉత్కంఠగా మారుతోంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మంత్రి కొండా సురేఖ కుమార్తె కొండా సుష్మిత చేసిన సంచలన వ్యాఖ్యల నేపథ్యంలో మొదలైన వివాదం.. ఇప్పుడు ఏకంగా మంత్రి పదవికే ఎసరు పెట్టే స్థాయికి చేరిందన్న చర్చ రాజకీయ వర్గాల్లో జోరందుకుంది. సుష్మిత వ్యాఖ్యలపై పార్టీ క్రమశిక్షణ కమిటీ ఇప్పటికే తీవ్రంగా స్పందించడంతో పాటు, మంత్రి కొండా సురేఖకు వివరణ కోరుతూ నోటీసులు జారీ చేసింది. సురేఖ తన వివరణలో సుష్మిత వ్యాఖ్యలతో తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేసినప్పటికీ.. పార్టీ అంతర్గతంగా వివాదం సద్దుమణిగే పరిస్థితి కనిపించడం లేదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు పలువురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఈ అంశాన్ని అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లేందుకు సిద్ధమవుతున్నట్లు వార్తలు రావడం పరిస్థితిని మరింత సంక్లిష్టంగా మార్చింది. సుమారు 20 నుంచి 30 మంది ఎమ్మెల్యేలు సీఎల్పీలో సమావేశమై ఈ వ్యవహారంపై చర్చించినట్లు కూడా తాజా కథనాలు పేర్కొంటున్నాయి.

**అధిష్ఠానం ముందున్న 'క్రమశిక్షణ' పరీక్ష**

కొండా సురేఖ, కొండా సుష్మిత వ్యవహారంతో పాటు చిన్నారెడ్డి, కంది శ్రీనివాస్‌రెడ్డి తదితర అంశాలపైనా టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ చర్చించినట్లు కమిటీ చైర్మన్ మల్లు రవి వెల్లడించారు. సుష్మిత వ్యాఖ్యలకు సంబంధించిన వీడియోలను పరిశీలించామని, ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన అంశాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే వివిధ నేతల నుంచి వచ్చిన ఫిర్యాదులు, వివరణలను పరిశీలిస్తున్న క్రమశిక్షణ కమిటీ.. అందరి వాదనలు విన్న అనంతరం నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. దీంతో కొండా సురేఖ విషయంలో అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్నది



ఆది శ్రీనివాస్

ఇప్పుడు కాంగ్రెస్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

**ఈసారి 'సర్దుబాటు' కష్టమేనా?**

గతంలోనూ కొండా కుటుంబానికి సంబంధించి కాంగ్రెస్‌లో వివాదాలు తెరపైకి వచ్చినా.. రాజకీయ సమీకరణాలు, సామాజిక సమీకరణాలు, వరంగల్ ప్రాంతంలో కొండా కుటుంబానికి ఉన్న ప్రభావం వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని అధిష్ఠానం సర్దుబాటు ధోరణి అవలంబించిందన్న అభిప్రాయం ఉంది. అయితే ఈసారి వ్యవహారం నేరుగా ముఖ్యమంత్రి ప్రతిష్ఠ, పార్టీ క్రమశిక్షణతో ముడిపడటంతో పరిస్థితి భిన్నంగా ఉందన్న చర్చ సాగుతోంది. ముఖ్యంగా సుష్మిత వ్యాఖ్యల అనంతరం సొంత పార్టీ ఎమ్మెల్యేల నుంచి కూడా వ్యతిరేకత వ్యక్తమవుతున్నట్లు వార్తలు రావడం సురేఖకు ప్రతికూలంగా మారుతున్న అంశంగా పార్టీ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. దీంతో మంత్రి పదవి నుంచి కొండా సురేఖను తప్పించే అవకాశాలను కూడా అధిష్ఠానం పరిశీలిస్తోందన్న ప్రచారం ఊపందుకుంది. అయితే దీనిపై ఇప్పటివరకు అధికారిక నిర్ణయం వెలువడలేదు.



**సురేఖ స్థానంలో ఆది శ్రీనివాస్?**

ఒకవేళ సురేఖపై వేటు పడితే.. ఆమె స్థానాన్ని ఎవరితో భర్తీ చేయాలన్నదానిపైనా కాంగ్రెస్‌లో చర్చ మొదలైనట్లు ప్రచారం జరుగుతోంది. సామాజిక సమీకరణాలను పరిగణనలోకి తీసుకుంటే వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేరు ముందుకు వస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఇప్పటికే ప్రభుత్వ విప్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయనకు మంత్రివర్గంలో అవకాశం కల్పించే అంశాన్ని పరిశీలించవచ్చన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. తాజా రాజకీయ విశ్లేషణల్లోనూ సురేఖ స్థానానికి ఆది శ్రీనివాస్ పేరు ప్రస్తావనకు వచ్చింది. అయితే ఇది ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో జరుగుతున్న చర్చ మాత్రమే. సురేఖపై చర్య, మంత్రి పదవి నుంచి తొలగింపు లేదా ప్రత్యామ్నాయంగా ఎవరిని తీసుకోవాలన్న అంశాలపై కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. సుష్మిత వ్యాఖ్యలతో మొదలైన వివాదం ఇప్పుడు పార్టీ క్రమశిక్షణ కమిటీ వరకు చేరడం, ఎమ్మెల్యేల నుంచి ఫిర్యాదులు రావడం, అధిష్ఠానం సీరియస్‌గా వ్యవహరిస్తున్న సంకేతాలు కనిపించడం.. తెలంగాణ కాంగ్రెస్‌లో కొత్త రాజకీయ సమీకరణాలకు దారితీస్తున్నాయి. ఈ పరిణామాల మధ్య కొండా సురేఖపై ఎలాంటి చర్య తీసుకుంటారన్నదే ఇప్పుడు కాంగ్రెస్‌లో అసలు ఉత్కంఠగా మారింది.

# విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాలు, బూట్ల పంపిణీ

**అక్షరశక్తి, భూపాలపల్లి:** భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాలు, బూట్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు విద్యార్థులకు స్వయంగా బ్యాగులు, పుస్తకాలు, బూట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని విద్యా వ్యవస్థను బలోపేతం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు విద్యాశాఖను స్వయంగా పర్యవేక్షిస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలలు మరియు కళాశాలల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని తెలిపారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు అందించేం



దుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదివి తల్లిదండ్రులకు, కళాశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని, విద్యార్థుల భవిష్యత్తు బాగుంటే రాష్ట్ర భవిష్యత్తు కూడా బాగుంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్ , వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, స్థానిక ప్రజాప్రతినిధులు,విద్యార్థులు సంఖ్యలో పాల్గొన్నారు.

# రెడ్లకో న్యాయం, బీసీలకో న్యాయమా?

**కొండా సురేఖకు నోటీసులపై బీసీ నాయకుల ఆగ్రహం**



**అక్షరశక్తి, హనుమకొండ :** దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు షోకాజ్ నోటీసు జారీ చేసిన వ్యవహారంపై వివిధ బీసీ సంఘాల నాయకులు తీవ్రంగా స్పందించారు. బీసీల పట్ల ఒక రకమైన న్యాయం, రెడ్డి సామాజిక వర్గం పట్ల మరో రకమైన న్యాయం జరుగుతోందని బీసీ ఐక్యవేదిక నాయకులు ప్రశ్నించారు. శనివారం హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో సామాజికవేత్త, బీసీ ఉద్యమ నాయకుడు డాక్టర్ పరికిపండ్ల అశోక్ మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డికి చెందిన సామాజిక వర్గానికి చెందిన కొంతమంది శాసన సభ్యులు అనేక సందర్భాల్లో ఏకవచనంతో విమర్శించినప్పటికీ, అప్పట్లో ప్రభుత్వం అదే స్థాయిలో స్పందించలేదని ఆరోపించారు. బీసీ మహిళగా, పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన కొండా సురేఖ విషయంలో మాత్రం ప్రభుత్వం అతిగా స్పందించి షోకాజ్ నోటీసు జారీ చేయడం పట్ల బీసీ వర్గాల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందన్నారు. బీసీ మహిళా మంత్రి విషయంలో ప్రభుత్వం వ్యవహరించిన తీరు సామాజిక న్యాయం సూత్రాలకు అనుగుణంగా ఉందా అని ప్రశ్నించారు. ఈ సమావేశం లో వివిధ కులసంఘాల బీసీ నాయకులు రాంపెల్లి లింగమూర్తి, ఆడెపు సుధాకర్, డాక్టర్ మియాపురం శివుడు, గోవిందుల జనార్ధన్, టౌటం శ్రీనివాస్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# దానం నాగేందర్‌పై అనర్హత పిటిషన్ తీర్పు రిజర్వు చేసిన హైకోర్టు




**అక్షరశక్తి, హైదరాబాద్ :** ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అనర్హత పిటిషన్ పై తెలంగాణ హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. సెప్టెంబర్ 16వ తేదీన తుది తీర్పు ఇవ్వనున్నట్లు జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ ధర్మాసనం శనివారం వెల్లడించింది. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై దాఖలైన అనర్హత పిటిషన్‌ను కొట్టివేస్తూ స్పీకర్ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ తెలంగాణ హైకోర్టులో బీఆర్ఎస్ నాయకులు పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ విచారణలో భాగంగా, దానం నాగేందర్ బీఆర్ఎస్ పార్టీలో గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరి, లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ కూడా చేశారని బీఆర్ఎస్ తరపు న్యాయవాదులు కె.వివేక్ రెడ్డి, గండ్ర మోహన్ రావు కోర్టుకు వివరించారు. పార్టీ మారినట్టు అన్ని ఆధారాలు ఉన్నా స్పీకర్ అనర్హత పిటిషన్ కొట్టివేశాడని వెల్లడించారు. తాను ఇంకా బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నారని ఫిరాయింపు ఎమ్మెల్యేల తరపు న్యాయవాదులు కోర్టుకు వెల్లడించారు. ఇరు వర్గాల వాదనలు విని తుది తీర్పును రిజర్వ్ చేస్తూ, సెప్టెంబర్ 16వ తేదీకి వాయిదా వేసింది.



# భూ సేకరణ ప్రక్రియను వేగవంతం కావాలి



- **హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి**

**అక్షరశక్తి, హనుమకొండ:** గౌరవెల్లి కాలువ ప్రాజెక్ట్ లో భాగంగా భూసేకరణ ప్రక్రియను సంబంధిత శాఖల అధికారులు మరింత వేగవంతం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో గౌరవెల్లి ప్రాజెక్ట్, పరకాల నియోజకవర్గ పరిధిలో గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవేస్, దేవాదుల ప్రాజెక్ట్ భూసేకరణ ప్రక్రియ పురోగతి, అవార్డు చెల్లింపులపై రెవెన్యూ, సాగునీటి పారుదల, జాతీయ రహదారుల శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. గౌరవెల్లి కాలువ కోసం వేలేరు, భీమదేవరపల్లి, ధర్మసాగర్ మండలాల పరిధిలోని గ్రామాల్లో ఇప్పటి వరకు చేపట్టిన భూసేకరణ, అవార్డు చెల్లింపులు, పెగ్ మార్కింగ్, పరకాల నియోజకవర్గం పరిధిలో గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే కోసం చేపట్టిన భూసేకరణ, పరిహారం చెల్లింపులు, తదితర అంశాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ భూసేకరణలో భాగంగా సేకరించిన భూముల్లో పెగ్ మార్కింగ్ వెంటనే చేయాలన్నారు. భూముల సర్వేలో లైసెన్స్డ్ సర్వేయర్లతో పెగ్ మార్కింగ్ ను త్వరగా పూర్తి చేయాలన్నారు. భూసేకరణ ప్రక్రియలో సంబంధిత రైతులకు పరిహారం చెల్లింపులో జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. పెండింగ్ చెల్లింపుల పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. భూసేకరణ ప్రక్రియను పటిష్టంగా చేపట్టాలన్నారు.

ఆర్వోబీలకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. పోర్టల్ లో నమోదై ఉన్న భూభారతి దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని అన్నారు. భూభారతి దరఖాస్తులు పెండింగ్ లో ఉండకుండా తహసీల్దార్లు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో చేపట్టిన భూముల రీసర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని, కొనసాగుతున్న రీసర్వేను సంబంధిత మండలాల తహసీల్దార్లు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు వెంకటేష్, డీఎస్. వెంకన్న, నేషనల్ హైవేస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ భరద్వాజ్, టెక్నికల్ మేనేజర్ లింగన్న, జనగామ సర్కిల్ సాగునీటిపారుదల (దేవాదుల) ఎస్ఈ సీతారామ్, గౌరవెల్లి ప్రాజెక్ట్ డీఈఈలు చైతన్య, నంద, భూసేకరణ విభాగం సూపరింటెండెంట్ జగత్ సింగ్, తహసీల్దార్లు పాల్గొన్నారు.

# రౌడీ షీటర్ల వ్యవహార శైలిపై నిరంతరం నిఘా పెట్టాలి

- **వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేతఇ ఐపిఎస్**

**అక్షరశక్తి, హనుమకొండ క్రైమ్:** పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్ల వ్యవహార శైలి పట్ల అధికారులు నిఘా పెట్టాలని వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేత,ఐపిఎస్ అధికారులను అదేశించారు. నెల వారి నేర సమీక్షా సమావేశంలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ అధ్వర్యంలో శనివారం కమిషనరేట్ కార్యాలయములో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డిసిపిలు, ఏసిపిలు పాల్గోన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నేరాల నియంత్రణలో భాగంగా ప్రతి పోలీస్ అధికారి నిరంతరం శ్రమించాల్సి వుంటుందని,ప్రతి పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది తమ పరిధిలోని ప్రజలతో సత్ససంబంధాలను కోనసాగించడంతో పాటు, వారి సమస్యలపై తక్షణమే స్పందించడం ద్వారా ప్రజలు పోలీసుల పట్ల స్నేహపూర్వకమైన వాతవరణం నెలకోల్పడం ద్వారా భవిష్యత్తులో ఎలాంటి శాంతి భద్రతల సంబంధించి ఎలాంటి సమస్యలు వచ్చిన వాటిని సులభంగా పరిష్కరించగలమని, ప్రధానం నేరంగా జరిగిన తరువాత చేసే దర్యాప్తు కన్నా నేరం జరగకుండా తీసుకునే ముందస్తూ చర్యలే కీలకమని. ప్రస్తుతం మత్తు పదార్థాల కారణంగా ఎంతో మంది యువత వారి భవిష్యత్తు అంధకారంగా మారుతోందని. ఈ సమస్యన నివారణకు పోలీస్ అధికారులు మత్తు పదార్థాల వినియోగదారుల గుర్తించడం ద్వారా వారితో విక్రయదారులకు కట్టడి చేయడంతో యువతను డ్రగ్స్ నుండి కాపాడుకోగలమని. ప్రతి పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ సిబ్బంది నియమించి వారి ద్వారా డ్రగ్స్ వినియోగ దారులు, విక్రయదారుల సమాచారం సేకరించాలని. గతంలో నేరాలకు పాల్పడి ప్రస్తుతం సమాజంలో జీవిస్తూన్న పాత నేరస్తుల కదలికలపై కుడా పోలీసులు కన్నెసి వుంచాలని, సైబర్ నేరగాళ్ల చేతుల్లో ప్రజలు మోసపోకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీస్ కమిషనర్ అధికారులు సూచించారు. అనంతరం పెండింగ్‌లోని కేసులకు సంబంధించి నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు, ప్రస్తుతం కోర్టులో పెండింగ్‌లో వున్న కేసుల స్థితిగతులు, స్టేషన్ అధికారులు, సిబ్బంది పనితీరుపై పోలీస్ కమిషనర్ సంబందిత పోలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో డిసిపిలు అంకిత్ కుమార్, దారా కవిత, రాజమహేంద్ర నాయక్, కిషన్ సింగ్, అదనపు డిసిపిలు సురేష్‌కుమార్, బాలస్వామితో పాటు ఏసిపిలు ఇతర పోలీస్ అధికారులు పాల్గోన్నారు.




## అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యం పట్టివేత

**అక్షరశక్తి, హసన్‌పర్తి :** ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు శుక్రవారం రోజున హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన పెట్రోలింగ్‌లో భారీగా అక్రమ రేషన్ బియ్యాన్ని హసన్‌పర్తి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి... 21082026 రోజున మధ్యాహ్నం 12:00 గంటల ప్రాంతంలో హసన్‌పర్తి నుండి హన్మకొండ వైపు రెండు ఆటో ట్రాలీలలో అక్రమంగా పి.డి. ఎస్ బియ్యం (రేషన్ బియ్యం) తరలిస్తున్నట్లు నమ్మదగిన సమాచారంతో, వెంటనే అప్రమత్తమైన పోలీసులు నల్లగట్టు గుట్ట వై జంక్షన్ వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. మధ్యాహ్నం 12:30 గంటల ప్రాంతంలో హసన్‌పర్తి నుండి హన్మకొండ వైపు వస్తున్న రెండు ఆటో ట్రాలీలను అడ్డుకుని, పంచుల సమక్షంలో తనిఖీ చేయగా వాటిలో అక్రమంగా తరలిస్తున్న పి.డి.ఎస్ బియ్యం బస్తాలు లభ్యమయ్యాయి. మొత్తం బియ్యం: 84 క్వింటాళ్లు (200 బస్తాలు) స్వాధీనం చేసుకున్నారు. సదరు బియ్యాన్ని, వాహనాలను పంచనామా నిర్వహించి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన ఇద్దరు నిందితులు, పరారీలో ఉన్న మరో నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## బాధితురాలికి రూ.3.50 లక్షల ఎల్.ఓ.సి అందజేత



**అక్షరశక్తి, భూపాలపల్లి:** భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాయంపేట మండల కేంద్రానికి చెందిన దానం మేఘన అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఎల్.ఓ.సి (లెటర్ ఆఫ్ క్రెడిట్) ద్వారా రూ.3లక్షల 50 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆరోగ్యశ్రీ పథకంలో కవర్ కాని వ్యాధుల చికిత్స కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్.ఓ.సి ద్వారా ప్రత్యేక ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నదని తెలిపారు. అర్హులైన పేద, మధ్యతరగతి కుటుంబాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## కొత్త ఓటరు నమోదుకు అవకాశం

**అక్షరశక్తి,వరంగల్:** 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న అర్హులైన యువతీ యువకులు కొత్త ఓటరుగా నమోదు చేసుకోవాలని అధికారులు సూచించారు. 2008 అక్టోబర్ 1వ తేదీ లేదా అంతకు ముందు జన్మించిన వారు ఓటరుగా నమోదు చేసుకునేందుకు అర్హులని తెలిపారు. ఓటరు నమోదుకు ఆధార్ కార్డు, జనన ధృవీకరణ పత్రం లేదా పదో తరగతి మెమో (ఎస్ఎస్సీ), బదిలీ ధృవీకరణ పత్రం (టీసీ), రెండు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు, కుటుంబ సభ్యుల్లో ఒకరి ఓటర్ గుర్తింపు కార్డు, మొబైల్ నంబర్ అవసరమని పేర్కొన్నారు. అర్హులు తమ సమీపంలోని గ్రామ, వార్డు సచివాలయాలు, మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అలాగే ఎన్‌వీఎస్‌పీ పోర్టల్ nvsp.in ద్వారా కూడా ఆన్‌లైన్‌లో ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం ఉందన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకుని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో భాగస్వాములు కావాలని అధికారులు కోరారు.

भारत निर्वाचन आयोग
ELECTION COMMISSION OF INDIA

GUEST COLUMN

# పెద్ది విగ్రహాన్ని కూల్చవచ్చు...
# కానీ తెలంగాణ ఉద్యమ చరిత్రను చెరిపేయలేరు!

## సుదర్శన్ రెడ్డి విగ్రహం తొలగింపుపై తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ ప్రశ్న

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితంలోని విలువైన సంవత్సరాలను ఉద్యమానికి అంకితం చేసిన ఉద్యమకారుల త్యాగాలను గౌరవించడం ప్రతి ప్రభుత్వ బాధ్యత. అలాంటి తెలంగాణ ఉద్యమకారుడు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, దివంగత పెద్ది సుదర్శన్ రెడ్డి జ్ఞాపకార్థంగా స్వచ్ఛందంగా ఉమ్మడి వరంగల్ ప్రజలు ఉద్యమకారులు ఏర్పాటు చేసిన విగ్రహం తొలగించిన ఘటన ఇప్పుడు నర్సంపేటలోనే కాకుండా తెలంగాణ ఉద్యమకారుల వర్గాల్లోనూ చర్చకు దారితీసింది. అనుమతులు లేవనే కారణంతో చర్య తీసుకున్నట్లు అధికారులు చెబుతున్నప్పటికీ, ఈ వ్యవహారంపై ప్రభుత్వం పూర్తి వివరాలను ప్రజలకు వెల్లడించాల్సిన అవసరం ఉంది. ఒకవైపు చట్టపరమైన నిబంధనలు, మరోవైపు ప్రజల భావోద్వేగాలు——ఈ రెండింటినీ సమన్వయం చేస్తూ సమస్యను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉంది. అయితే ఈ ఘటనను కేవలం ఒక విగ్రహాన్ని తొలగించిన పరిపాలనా చర్యగా మాత్రమే చూడటం సరిపోదు. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసిన వ్యక్తుల జ్ఞాపకాలను ప్రభుత్వం ఏ విధంగా గౌరవిస్తోంది? రాజకీయ భేదాలు ఉన్నప్పటికీ ఉద్యమకారుల చరిత్రను సమానంగా గుర్తిస్తున్నదా? అనే ప్రశ్నలు ఇప్పుడు ముందుకు వస్తున్నాయి. తెలంగాణ ఉద్యమం ఎవరి సొత్తు కాదు తెలంగాణ ఉద్యమం ఒక్క పార్టీకి, ఒక్క నాయకుడికి, ఒక్క సిద్ధాంతానికి సంబంధించినది కాదు. అది కోట్లాది తెలంగాణ ప్రజల ఆకాంక్షల నుంచి పుట్టిన మహత్తర ప్రజా ఉద్యమం.

విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, కార్మికులు, మేధావులు, మహిళలు, యువత——సమాజంలోని అనేక వర్గాలు స్వరాష్ట్ర సాధన కోసం పోరాడాయి. ప్రతి ప్రాంతంలో ప్రజలను చైతన్యపరిచి, ఉద్యమాన్ని గ్రామాలు, పట్టణాలు, విశ్వవిద్యాలయాల వరకు తీసుకెళ్లిన అనేక మంది ఉద్యమకారుల పాత్ర తెలంగాణ చరిత్రలో ప్రత్యేకమైనది. అందులో పెద్ది సుదర్శన్ రెడ్డి కూడా తెలంగాణ మలిదశ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న నాయకుడిగా ఆయన అనుచరులు, ఉద్యమకారులు గుర్తుచేసుకుంటున్నారు. ఆయన మరణానంతరం కూడా ఆయన ఉద్యమ సేవలను స్మరించుకుంటూ వివిధ వర్గాలు కార్యక్రమాలు నిర్వహించాయి. కాబట్టి ఒక ఉద్యమకారుడి జ్ఞాపకాన్ని గౌరవించడం ఒక రాజకీయ పార్టీకి మద్దతు ఇవ్వడం కాదు. అది తెలంగాణ ఉద్యమ చరిత్రకు గౌరవం ఇవ్వడం.



- తిరుపతి యాదవ్.
కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి జేఏసీ చైర్మన్
టీజీవీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్

**నర్సంపేట అభివృద్ధితో**
**పెద్ది సుదర్శన్ రెడ్డి అనుబంధం**

నర్సంపేట ప్రాంతంలో పెద్ది సుదర్శన్ రెడ్డి చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు, ఆయన అభిమానులు, అనుచరులు ప్రత్యేకంగా గుర్తుచేసుకుంటున్నారు. గోదావరి జలాలను దేవాదుల ప్రాజెక్టు ద్వారా నర్సంపేట ప్రాంతానికి తీసుకురావడం, పాకాల చెరువును నింపి రైతులకు సాగునీరు అందించేందుకు కృషి చేయడం, ప్రజా అవసరాల కోసం నిధులు సాధించడం వంటి అంశాలను ఆయన సేవలుగా ప్రస్తావిస్తున్నారు. అలాగే నర్సంపేట ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఏర్పాటుకు ఆయన చేసిన కృషిని గుర్తిస్తూ, ఆ కళాశాలకు పెద్ది సుదర్శన్ రెడ్డి పేరు పెట్టాలని కూడా డిమాండ్లు వినిపించాయి. అందువల్ల నర్సంపేట ప్రజలలో ఆయన ఒక రాజకీయ నాయకుడిగా మాత్రమే కాకుండా, తమ ప్రాంత అభివృద్ధితో అనుబంధం ఉన్న ప్రజా ప్రతినిధిగా గుర్తింపు పొందారు.

**విగ్రహం అంటే కేవలం రాతి ప్రతిమ కాదు**

ఒక విగ్రహం కేవలం రాయి, లోహం లేదా కాంక్రీట్‌తో తయారైన ప్రతిమ కాదు. అది ఒక వ్యక్తి చేసిన సేవలకు గుర్తు. అది ఒక ఉద్యమానికి ప్రతీక. అది ఒక తరం చేసిన పోరాటానికి జ్ఞాపకం. అది భవిష్యత్ తరాలకు చరిత్రను పరిచయం చేసే చిహ్నం. ప్రజలు ఒక ఉద్యమకారుడి జ్ఞాపకాన్ని నిలబెట్టుకోవాలనుకుంటే, ప్రభుత్వం దానిని కేవలం రాజకీయ కోణంలో చూడకూడదు. చట్టపరమైన అనుమతులు అవసరమైతే వాటిని స్పష్టంగా తెలియజేసి, నిబంధనలకు అనుగుణంగా ప్రత్యామ్నాయ మార్గాన్ని చూపించాలి. కూల్చివేత చివరి పరిష్కారం కాకూడదు. చర్చ, సమన్వయం, చట్టబద్ధమైన పరిష్కారమే ప్రజాస్వామ్య పద్ధతి.

**ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిన ప్రశ్నలు**

పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహం ఏర్పాటు విషయంలో అనుమతులు లేవనే కారణం చెబుతున్నట్లయితే ప్రభుత్వం కొన్ని అంశాలపై స్పష్టత ఇవ్వాలి. ఏ నిబంధనల ప్రకారం చర్య తీసుకున్నారు?, విగ్రహ ఏర్పాటుకు అనుమతులు పొందే విధానం ఏమిటి?, ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్నారా?, నిబంధనలకు అనుగుణంగా విగ్రహ ఏర్పాటుకు ప్రత్యామ్నాయ స్థలాన్ని సూచించారా?,
తెలంగాణ ఉద్యమకారుల స్మారక చిహ్నాల విషయంలో ప్రభుత్వం ఒకే విధానాన్ని పాటిస్తున్నదా? ఈ ప్రశ్నలకు ప్రభుత్వం పారదర్శకంగా సమాధానం ఇవ్వాలి. కక్షసాధింపు చర్యలపై జరుగుతున్న చర్చకు ప్రభుత్వం సమాధానం చెప్పాలి. తెలంగాణ ఉద్యమకారుల విగ్రహాలు, జ్ఞాపక చిహ్నాల విషయంలో జరుగుతున్న కొన్ని పరిణామాలు రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీశాయి. ఇవి రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగమేనా? అనే అనుమానాలను ప్రతిపక్షాలు, కొందరు తెలంగాణ ఉద్యమకారులు వ్యక్తం చేస్తున్నారు. అయితే ఇలాంటి ఆరోపణలను నిర్ధారిత వాస్తవాలుగా కాకుండా రాజకీయ విమర్శలుగా మాత్రమే చూడాలి. ప్రభుత్వం కూడా ఈ అనుమానాలకు తావులేకుండా తన నిర్ణయాలకు సంబంధించిన పూర్తి వివరాలను ప్రజల ముందు ఉంచాలి. ఎందుకంటే ప్రజాస్వామ్యంలో ప్రభుత్వ నిర్ణయాలపై ప్రశ్నలు రావడం సహజం. ఆ ప్రశ్నలకు పారదర్శకంగా సమాధానం ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత.

**తెలంగాణ తల్లి రూపకల్పనపై**
**కూడా చర్చ అవసరం**

తెలంగాణ అస్తిత్వానికి ప్రతీకగా భావించే తెలంగాణ తల్లి రూపకల్పనలో చేసిన మార్పులు కూడా గతంలో రాజకీయ చర్చకు దారితీశాయి. సచివాలయంలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహ నమూనాలో కిరీటం, గాజులు, ఇతర ఆభరణాల విషయంలో మార్పులు చేయడం, రూపకల్పనను మార్చడంపై ప్రతిపక్షాలు విమర్శలు వ్యక్తం చేశాయి. తెలంగాణ తల్లి కేవలం ఒక విగ్రహం కాదు. తెలంగాణ భాష, సంస్కృతి, సంప్రదాయం, చరిత్ర, ఆత్మగౌరవానికి ప్రతీక. అందువల్ల తెలంగాణ తల్లి రూపకల్పనలో మార్పులు చేసినప్పుడు ప్రభుత్వం ప్రజలకు స్పష్టమైన వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఒకవైపు తెలంగాణ ఉద్యమకారుల జ్ఞాపక చిహ్నాల విషయంలో వివాదాలు, మరోవైపు తెలంగాణ అస్తిత్వానికి సంబంధించిన ప్రతీకల రూపకల్పనపై చర్చలు జరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ప్రజలలో ఏర్పడుతున్న సందేహాలకు సమాధానం ఇవ్వాలి.

**ఒకరికి ఒక న్యాయం...**
**మరొకరికి మరో న్యాయం ఎందుకు?**

తెలంగాణ చరిత్ర, ఉద్యమం, ప్రజల ఆకాంక్షలకు సంబంధించిన స్మారక చిహ్నాల విషయంలో ప్రభుత్వం ఒకే ప్రమాణాన్ని పాటించాలి. ఎవరైనా వ్యక్తి రాజకీయంగా మనకు నచ్చకపోయినా, ఆయన ప్రజా జీవితంలో చేసిన సేవలను చరిత్ర నుంచి తొలగించడం సమంజసం కాదు. అదే విధంగా ఒక వ్యక్తి రాజకీయంగా మనకు అనుకూలంగా ఉన్నాడనే కారణంతో నిబంధనలను పక్కన పెట్టడం కూడా సరికాదు. న్యాయం అందరికీ ఒకటే ఉండాలి. నిబంధనలు అందరికీ సమానంగా వర్తించాలి. ఇదే ప్రజాస్వామ్యానికి ప్రాథమిక సూత్రం. తెలంగాణ చరిత్ర రాజకీయ కక్షలకు బలి కాకూడదు. ప్రభుత్వాలు వస్తాయి... పోతాయి. పార్టీలు అధికారంలోకి వస్తాయి... ప్రతిపక్షంలోకి వెళ్తాయి. కానీ చరిత్ర మాత్రం ప్రజల జ్ఞాపకాల్లో ఉంటుంది. ఈరోజు అధికారంలో ఉన్నవారు రేపు ప్రతిపక్షంలో ఉండవచ్చు. ఈరోజు ప్రతిపక్షంలో ఉన్నవారు రేపు అధికారంలోకి రావచ్చు. అందుకే ప్రభుత్వాలు తీసుకునే నిర్ణయాలు తాత్కాలిక రాజకీయ ప్రయోజనాల కంటే భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకుని ఉండాలి. ఉద్యమకారుల విగ్రహాలు, స్మారక చిహ్నాలు పార్టీ రాజకీయాలకు అతీతంగా ఉండాలి.

**దొంతిపై వచ్చిన విమర్శలపైనా స్పష్టత అవసరం**

నర్సంపేట రాజకీయాల్లో గతంలో కక్షపూరిత రాజకీయాలు, రాజకీయ ప్రత్యర్థులపై వేధింపులు, హింసకు సంబంధించిన ఆరోపణలు ఉన్నాయని వివిధ రాజకీయ వర్గాలు విమర్శలు చేస్తుంటాయి. అయితే ఇలాంటి తీవ్రమైన ఆరోపణలను నిర్ధారిత వాస్తవాలుగా పేర్కొనకుండా, సంబంధిత ఆధారాలు, అధికారిక రికార్డులు, న్యాయపరమైన నిర్ణయాల ఆధారంగానే ప్రజల ముందుంచాలి. రాజకీయ ఆరోపణల కంటే వాస్తవాల వెల్లడి, సమగ్ర విచారణ, చట్టపరమైన చర్యలే ప్రజాస్వామ్యానికి బలం. నర్సంపేటలో రాజకీయ కక్షలకు తావులేని శాంతియుత వాతావరణం కొనసాగడం ప్రతి ఒక్కరి బాధ్యత.

**పార్టీలకతీతంగా ఉద్యమకారుల ఐక్యత అవసరం**

తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవం విషయంలో పార్టీ జెండాలకు అతీతంగా ఆలోచించాల్సిన అవసరం ఉంది. విద్యార్థి ఉద్యమకారులు, మాజీ ఉద్యమకారులు, మేధావులు, ప్రజా సంఘాలు, యువత——అందరూ ప్రజాస్వామ్య పద్ధతుల్లో తమ అభిప్రాయాలను వ్యక్తం చేయాలి. ఎటువంటి హింసకు తావులేకుండా, చట్టబద్ధమైన మార్గాల్లో ఉద్యమ చరిత్రకు గౌరవం తీసుకురావాలి. ఉద్యమకారుల ఆత్మగౌరవం కోసం పోరాటం అంటే మరో పార్టీపై పోరాటం కాదు. అది తెలంగాణ చరిత్రను కాపాడే బాధ్యత.

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించాలి**

తెలంగాణ ఉద్యమకారుల పట్ల ప్రభుత్వం నిజమైన గౌరవం కలిగి ఉంటే, పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహం విషయంలో ఏర్పడిన వివాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించాలి. అన్ని చట్టపరమైన నిబంధనలను పాటిస్తూ, ప్రజల మనోభావాలను గౌరవించే విధంగా గౌరవప్రదమైన ప్రదేశంలో పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ముందుకు రావాలి. ఇది కేవలం ఒక విగ్రహం కోసం చేస్తున్న డిమాండ్ కాదు. ఇది తెలంగాణ ఉద్యమ చరిత్రకు గౌరవం కోసం చేస్తున్న డిమాండ్. ఇది తెలంగాణ ప్రజల భావోద్వేగానికి గౌరవం కోసం చేస్తున్న డిమాండ్. ఇది ఉద్యమకారుల ఆత్మగౌరవం కోసం చేస్తున్న డిమాండ్. పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహం ఏర్పాటుకు సంబంధించిన ఘటనపై ప్రభుత్వం పూర్తి వివరణ ఇవ్వాలి. అన్ని చట్టపరమైన అనుమతులు, నిబంధనలను ప్రజల ముందుంచాలి. నిబంధనలకు అనుగుణంగా గౌరవప్రదమైన ప్రదేశంలో విగ్రహం ఏర్పాటు చేయాలి. తెలంగాణ ఉద్యమకారుల స్మారక చిహ్నాల విషయంలో పార్టీ రాజకీయాలకు అతీతమైన విధానాన్ని రూపొందించాలి. తెలంగాణ రాజకీయ కక్షలకు తావులేని శాంతియుత వాతావరణాన్ని కాపాడాలి. చరిత్రను కూల్చడం ఎవరి వల్లా కాదు. విగ్రహాన్ని తొలగించవచ్చు. గద్దెను కూల్చవచ్చు. ఒక గుర్తును ఒకచోట నుంచి మరోచోటికి మార్చవచ్చు. కానీ ప్రజల గుండెల్లో నిలిచిన జ్ఞాపకాలను ఎవ్వరూ కూల్చలేరు. తెలంగాణ కోసం పోరాడిన ప్రతి ఉద్యమకారుడి చరిత్రను భావితరాలకు అందించడం మనందరి బాధ్యత. విగ్రహాలను కూల్చవచ్చు... కానీ తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని కూల్చలేరు! గుర్తులను తొలగించవచ్చు... కానీ ప్రజల జ్ఞాపకాల నుంచి చరిత్రను చెరిపేయలేరు! పెద్ది సుదర్శన్ రెడ్డి పోరాట స్ఫూర్తి చిరస్మరణీయం. తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవం చిరస్థాయిగా నిలవాలి.

***తెలంగాణ ఉద్యమ చరిత్రను***
***కాపాడుకుందాం...***
***ఉద్యమకారుల గౌరవాన్ని***
***నిలబెట్టుకుందాం...***
***తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని***
***కాపాడుకుందాం!***

Printer, Publisher by Palle Ravi Vamshi Mohan on behalf M/s Creative Media Group by Printed at Ramani Web Offset Printers H.No. 8-82/11/1, Autonagar, Bommakal Village, Mdl&Dist: Karimnagar-505001. T.S. Published at H.No. 2-1-14, Saraswathi Nagar, Vidyaranyapuri, Mdl: Hanamkonda, Dist: Warangal-506009. T.S. Editor: Dr PR Vamshimohan.